www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
11.09.2024
సంపుటి:2 సంచిక:318

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# తెలంగాణకు గుడ్ న్యూస్

- నాలుగు మెడికల్ కాలేజీల నిర్మాణాలకు కేంద్ర ఆరోగ్య శాఖ ఓకే
- మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ లలో అనుమతి
- ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ మంగళవారం నాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 మెడికల్ కాలేజీల కు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. కాలేజీలకు అనుమతిపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ నేడు (సెప్టెంబర్ 10న) లేఖ పంపించింది. మంజూరైన నాలుగు కాలేజీలలో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల (MBBS Seats) చొప్పున, తెలంగాణలో మరో 200 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాజనర్సింహా ఎప్పటికప్పుడూ మానిటర్ చేశారు. మహేశ్వరం, కుత్బుల్లాపూర్, యాదాద్రి, మెదక్ మెడికల్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ నాలుగు మెడికల్ కాలేజీల్లోని ఖాళీలను నింపి, ఆ తర్వాతే మిగిలిన కాలేజీల్లోకి సిబ్బందిని బదిలీ చేసింది ప్రభుత్వం. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. మెడికల్ కాలేజీతో పాటు అక్కడి హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబొరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్య శాఖకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి,

..మిగతా 2 లో



# మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

- సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం
- ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలి
- నాడు దొరల చేతుల్లో తెలంగాణ
- ఆ భూమి పేదలకు పంపిణీ



చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాన్ని ప్రకటించారు. హైదరాబాద్ కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించినట్లు రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని రాష్ట్ర ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు. సాయుధ రైతాంగ పోరాటం అంటే గుర్తుకొచ్చే పేరు ఐలమ్మ అని పేర్కొన్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దుర్మార్గాలు, అవినీతిపై పోరాటం సాగించిన వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు తెలంగాణ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఆనాడు తెలంగాణలో దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాల భూములను పేదలకు, పీడిత వర్గాలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేయడం అందరికీ తెలిసిందే. చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే దివంగత ప్రధాని ఇందిరా గాంధీ భూ సంస్కరణలు తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పేదవాడి ఆత్మగౌరవం సొంత భూమి, సొంత జాగా అని భావించి.. అందుకే ఇందిరాగాంధీ పేదలకు లక్షల ఎకరాల భూమి పంచిపెట్టారని పేర్కొన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు దారుణంగా వ్యవహరిస్తున్నాయని.. తెలంగాణలో పదేళ్లపాటు పాలన సాగించిన బీఆర్ఎస్ నేతలు ధరణి ముసుగులో పేదల భూములను గుంజుకునే కుట్ర జరిగిందని ఆరోపించారు. కనుక పేదల భూములను కాపాడేందుకే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. భూములు కేవలం కొందరు దొరలు, భూస్వాములకు మాత్రమే ఉండేవి. చాకలి ఐలమ్మ పోరాటంతో స్ఫూర్తి పొంది ఇందిరాగాంధీ పేదలుకు లక్షల ఎకరాల భూమి ఇచ్చారు. చాకలి ఐలమ్మ సాయుధ రైతాంగ పోరాటం నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించనుంది. చరిత్రలో కొంతమంది ఎప్పటికీ గొప్పగా ఉండాలని భావిస్తున్నాం. ఐఐహెచ్‌టీని హైదరాబాద్ లో ప్రారంభించాం. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి వారిని గౌరవించుకున్నాం. కొందరికి మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉన్న ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చాం. ప్రజా పాలన తీసుకొచ్చి మహాత్మా జ్యోతిరావు పూలే పేరును ప్రజా భవన్ కు పెట్టి సార్థం చేసుకున్నాం. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని కంచె ఐలయ్య సూచించారు. ప్రజల నుంచి వస్తున్న సూచన మేరకు కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా నామకరణం చేయాలని నిర్ణయం తీసుకున్నాం



## కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వచ్చే వాటాను
# 50 శాతానికి పెంచాలి

- ప్రజాభవనన్‌లో జరిగిన 16వ కేంద్ర ఆర్థిక సంఘం సమావేశం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వచ్చే వాటాను 50 శాతానికి పెంచాలని, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించే వెసులుబాటు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. ప్రజాభవన్లో జరిగిన 16వ కేంద్ర ఆర్థిక సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రారంభ ఉపన్యాసాన్ని డిప్యూటీ సీఎం పలు అంశాలను ప్రస్తావించారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి

..మిగతా 2 లో




# 3 నెలల్లో బీసీ కులగణన చేయండి

**- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీసీ కులగణన 3 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించింది. బీసీ కులగణన చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ను ఎర్ర సత్యనారాయణ అనే వ్యక్తి 2019లో ఫైల్ చేశారు. కాగా ఈ పిటిషన్పై సీజే ధర్మాసనం ఇవాళ (సెప్టెంబరు 10వ తేదీ 2024) మరోసారి విచారించింది. బీసీ కులగణనపై సుప్రీం కోర్టు ఉత్తర్వులున్నాయని

..మిగతా 2 లో



# వీరికి డ్యూటీ అంటే లూటియే

- వసూల్ రాజాలుగా చైన్ మెన్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది
- చందానగర్ సర్కిల్ లో కింగ్ మేకర్లు వీళ్లే
- నిర్మాణాలు జరగాలంటే వీరు అడిగినంత ఇవ్వాల్సిందే లేకుంటే అంతే సంగతి.
- సర్కిల్ మొత్తంలో ఒక్క టీపీఎస్ అందుబాటులో లేకపోవడంతో రెచ్చిపోతున్న సిబ్బంది
- కాసులు కురిపిస్తున్న గురుకుల,అయ్యప్ప సొసైటీ ల్యాండ్స్
- కింది నుంచి పై దాకా కొనసాగుతున్న మామూళ్ల యవ్వారం
- పత్రికల్లో వార్తలు వస్తున్నా పట్టించుకోని వైనం

..మిగతా 2 లో

# నిబంధనల ప్రకారమే పీఏసీ ఛైర్మన్ నియామకం

- రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు
- జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా బీఆర్ఎస్ వైఖరి మారలేదు
- మంత్రి శ్రీధర్ బాబు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

శాసనసభ నిబంధనల ప్రకారమే పీఏసీ ఛైర్మన్ను నియమించారని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ గా అరికెపూడి గాంధీ నియామకంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను మంత్రి తిప్పికొట్టారు. తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేను అని పీఏసీ ఛైర్మన్ స్వయంగా చెప్పారని అన్నారు. బీఆర్ఎస్

..మిగతా 2 లో



# అసెంబ్లీ ఎన్నికల బరిలో అఫ్జల్ గురు సోదరుడు

- సోపోర్ నియోజకవర్గం నుంచి స్వంతంత్ర అభ్యర్థిగా పోటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. 2011లో పార్లమెంటుపై దాడి ఘటనలో దోషి అఫ్జల్ గురు పెద్ద సోదరుడు అజాజ్ అహ్మద్ గురు ఈ ఎన్నికల్లో నిలబడుతున్నారు. సోపోర్ నియోజకవర్గం నుంచి స్వంతంత్ర అభ్యర్థిగా ఆయన పోటీలోకి దిగుతున్నారు. మంగళ, బుధవారాల్లో ఆయన నామినేషన్

..మిగతా 2 లో

# భారత్ శరవేగంగా ముందుకు దూసుకుపోతోంది

- రాజకీయాలు కమీషన్లుగా మారాయి
- సీఆర్ రావు ప్రపంచం గర్వించదగ్గ ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త
- ఆయన అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భారత్ శరవేగంగా ముందుకు దూసుకుపోతోందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. అదే సమయంలో అనూహ్యంగా జనాభా పెరుగుతోందని, ప్రతి రంగంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సీఆర్ రావు అడ్వాన్స్డ్ ఇనిస్టిట్యూట్ మాథ్యమాటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్లో జరిగిన పద్మవిభూషణ్ ప్రొఫెసర్ కల్యంపూడి రాధాకృష్ణారావు 104వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రొఫెసర్ కల్యంపూడి

..మిగతా 2 లో

# సైబర్ భద్రతతోనే దేశ ప్రగతి

- నేరాల అడ్డుకట్టకు 5 వేల మంది కమాండోలకు శిక్షణ
- ఐ4సీ వ్యవస్థాపక దినోత్సవంలో కేంద్ర మంత్రి అమిత్ షా



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సైబర్ భద్రతతోనే దేశ ప్రగతి సాధ్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) తొలి వ్యవస్థాపక దినోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు. దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక పాత్ర పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని వెల్లడించారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోచిస్తుందన్నారు. సైబర్ నేరాలకు హద్దులు లేవని, వాటిని ఎదుర్కొనేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రధాన బ్యాంకులు, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్

..మిగతా 2 లో

# తెలంగాణకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి**

ఇతర ఆఫీసర్లు, డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది. కొత్తగా మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల ఏర్పాటు కోసం సకాలంలో అవసరమైన నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, అడిషనల్ డీఎంఈ, ఇతర ఉన్నతాధికారులను మంత్రి దామోదర అభినందించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను డెవలప్ చేసి, ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వచ్చే వాటాను 50 శాతానికి పెంచాలి

**మొదటిపేజీ తరువాయి**

జీవరేఖ లాంటి పథకాలు రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా, అధిక భద్రతను కల్పిస్తాయని అన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా కేంద్ర ప్రాయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించుకునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆర్థిక సంఘాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. కీలక దశలో ఉన్న తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందని వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో సతమతం అవుతోందని వివరించారు. సెస్సు, సర్చార్జీలల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి కోరారు. సంక్షేమ కార్యక్రమాల బలోపేతం, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. చారిత్రక కారణాల వల్ల అభివృద్ధిలో అసమానతలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని చెప్పారు. ఇలాంటి అసమానతలు మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని గుర్తు చేశారు. అసమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.

# సైబర్ భద్రతతోనే దేశ ప్రగతి

**మొదటిపేజీ తరువాయి**

సెంటర్ ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. భారతదేశంలో సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చడం ఎంతో అవసరం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే లావాదేవీల్లో 46 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయని చెప్పారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్థవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని వెల్లడించారు.



గురుకుల్ ట్రస్ట్ అయ్యప్ప సొసైటీ భారీ నిర్మాణం.



అయ్యప్ప సొసైటీ,సర్వే ఆఫ్ ఇండియా లో నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణం.

# వీరికి డ్యూటీ అంటే లూటియే

- వసూల్ రాజాలుగా చైన్ మెన్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది
- చందానగర్ సర్కిల్ లో కింగ్ మేకర్లు వీళ్లే
- "చందానగర్ సర్కిల్-21లో కింగ్ మేకర్లు వీళ్లే సర్కిల్ పరిధిలో
- నిర్మాణాలు జరగాలంటే వీరు అడిగినంత ఇవ్వాల్సిందే లేకుంటే అంతే సంగతి.
- సర్కిల్ మొత్తంలో ఒక్క టీపీఎస్ అందుబాటులో లేకపోవడంతో రెచ్చిపోతున్న సిబ్బంది
- .కాసులు కురిపిస్తున్న గురుకుల,అయ్యప్ప సోసైటీ ల్యాండ్స్ కింది నుంచి పై దాకా కొనసాగుతున్న మామూళ్ల యవ్వారం.
- పత్రికల్లో వార్తలు వస్తున్నా పట్టించుకోని వైనం

**శేరిలింగంపల్లి-విశాల భారతి**

చందానగర్ సర్కిల్ 21లో చైన్ మెన్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హవా కొనసాగుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో వీళ్లే కింగ్ మేకర్లు. సర్కిల్ 21 పరిధిలో ఎక్కడ ఏ బిల్డింగ్ కట్టినా..ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా..వీరికి అడిగినంత ఇచ్చుకోవాల్సిందే. కాదు, కుదరదు అంటే కొత్తగా ఒక ఇటుకను కూడా పేర్చనియ్యరు.తట్టెడు సిమెంట్ ను కూడా పోయ్యనివ్వరు. వాస్తవానికి జీహెచ్ఎంసీ పరిధిలో చందానగర్ సర్కిల్ 21 నిర్మాణ రంగంలో వేగంగా దూసుకుపోతోంది.ఈ సర్కిల్ పరిధిలో చందానగర్, మియాపూర్,హఫిజ్ పేట్, మాదాపూర్ మొత్తం నాలుగు డివిజన్లున్నాయి. సుమారు 3 లక్షల వరకు జనాభా ఉంటుంది. ప్రతీ ఏటా కొన్ని వందల భవనాల నిర్మాణాలు జరుగుతుంటాయి. గురుకుల్ ట్రస్ట్ ల్యాండ్స్, సర్వే ఆఫ్ ఇండియా,గోకుల్ ప్లాట్స్ సోసైటీ వంటి భూములు కూడా చందానగర్ సర్కిల్ పరిధిలోనే ఉన్నాయి.ముఖ్యంగా అయ్యప్ప సొసైటీలో నిర్మిస్తున్న కోటయ్య అనే ఓ బిల్డర్ ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా భారీ భావనాలు నిర్మిస్తూ తనను అడిగేవారే లేరన్నట్టుగా రెచ్చిపోతున్నాడు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే లైట్ తీసుకుంటాడు. అయ్యప్ప సొసైటీలో ఇతనికి దాదాపు పదుల సంఖ్యలో భవనాలు ఉన్నాయి. ఒక్కదానికి కూడా ఎలాంటి కనీస అనుమతులు లేకుండా భారీ భవనాలు నిర్మిస్తున్న ఎవరు అడ్డుకోరు సరికదా దగ్గరుండి మరీ అధికారులే వాటిని పూర్తి స్థాయిలో వారి అధికారాన్ని అడ్డంపెట్టి సంరక్షిస్తుంటారని సొసైటీ లో టాక్. కేవలం ఒక కోటయ్యే కాకుండా ఇంకా చాలా మంది ఈ జాబితాలో ఉన్నారు. అయ్యప్ప సొసైటీలో నిర్మిస్తున్న కోటయ్య లాంటి వారికి ఒక న్యాయం చిన్న చితక ఇళ్లు నిర్మించేవారకి మారో న్యాయమా అంటూ మొత్తం సొసైటీలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.ఇలా మన ఘనత వహించిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై సర్వత్ర అయ్యప్ప సొసైటీ మొత్తంలో చర్చనీయాంశం అయ్యింది. సర్కిల్ 21 పరిధిలోని భవన నిర్మాణాల విషయంలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరే అవకాశాలున్నాయి.ప్రతీ సంవత్సరం వందల కొద్ది భారీ భవన నిర్మాణాలు జరుగుతున్నందున కోట్లల్లో సోమ్ము సర్కార్ ఖజనాకు జమ అయ్యే ఛాన్సుంది.కానీ, ఇక్కడ అలా జరగడం లేదు.సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం మొత్తం నిర్వీర్యం అయిపోయింది. నిబంధనల ప్రకారం చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని టౌన్ ప్లానింగ్ వింగ్ కు నలుగురు టీపీఎస్ అధికారులుండాలి. అయితే వీరిలో ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రస్తుతం అందుబాటులో లేకపోవడం బాధాకరం.ఉన్నతాధికారులు ఒక టీపీఎస్ అధికారిని చందానగర్ కు కేటాయించినప్పటికీ ప్రస్తుతం అతను కొత్త కావడంతో సర్కిల్లో చైన్ మెన్లు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కింగ్ మేకర్ల అవతారమెత్తారు. చందానగర్ లో వీరు ఆడిందే ఆట..పాడిందే పాటన్న చందనంగా మారిపోయింది. చందానగర్ సర్కిల్ పరిధిలో ప్రతీరోజు అనేక చోట్ల కొత్త భవనాలు, అదనపు బిల్డింగ్స్ నిర్మాణాలు, సెల్లార్ల కన్స్ట్రక్షన్స్ జరుగుతుంటాయి.అయితే ఎక్కడ కొత్త నిర్మాణాలు ప్రారంభమైనా అక్కడ ఈ చైన్ మెన్లు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గద్దల్లా వాలిపోవడం పరిపాటిగా మారిపోయింది.భవన నిర్మాణ యాజమానులు వీరికి అడిగినంత ఇస్తే కానీ,అస్సలు ఊరుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. జీరో పర్మిషన్ కు ఎంత చెల్లించాలి, అదనపు ఫ్లోర్స్ కన్స్ట్రక్షన్ కు ఎంత ముట్టజెప్పాలి..కొత్త భవనాల నిర్మాణాలకు ఎంత చెల్లించాలి అనే విషయాలపై వీరే ఓ ధరను నిర్ణయించేస్తున్నారు.ఒకవేళ వీరు చెప్పినంత ఇవ్వకుంటే వెంటనే ఉన్నతాధికారులకు సదరు నిర్మాణ యాజమానుల వివరాలను చేరవేసి పనులను నిలిపివేయిస్తున్నారనే విమర్శలున్నాయి.ఫైర్ సెఫ్టీ,సెట్ బ్యాక్,ఇతరత్రా కారణాలు చెప్పి నిర్మాణాలు నిలుపుదల చేయిస్తున్నారు.ఈ విషయంలో చైన్ మెన్లు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉన్నతాధికారుల నుంచి అండదండలు పుష్కలంగా అందుతున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు ఇచ్చిన సపోర్టుతోనే ఈ అవినీతి తిమింగలాలు రెచ్చిపోతున్నట్లు సమాచారం.రోజు వారిగా బిల్డింగ్ నిర్మాణ యాజమానుల దగ్గర వసూల్ చేసుకొచ్చిన అవినీతి సోమ్మును పై అధికారులకు వారి వారి స్థాయిలను బట్టి ఎవరి ముల్లే వారికి అప్పజెబుతున్నట్లు తెలుస్తోంది. చందానగర్ సర్కిల్ 21 లిమిట్స్ లో వీరి ఆగడాలకు అడ్డూఅదుపులేని పరిస్థితి దాపురించింది. ఈ వ్యవహారాలపై పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా..ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అయితే వీరి లీలలను భరించలేని ప్రజలు మాత్రం మున్సిపల్ అధికారుల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు.

**ఆధారాలతో నిరూపిస్తాం...**

**ఇక చందానగర్ లో జరుగుతున్న ఈ అవినీతి దందాలు,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్,చైన్ మెన్ల లీలలపై పూర్తి ఆధారాలతో 'విశాల భారతి'లో మరో కథనంతో త్వరలోనే పాఠకులకు బహిర్గతం చేస్తాం.**



# రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**ఆమనగల్లు విశాలభారతి :** రాష్ట్ర రాజధానికి అతి దగ్గరలో గల ఆమనగల్లు మండలంలో రీజనల్ రింగ్ రోడ్ మార్కింగ్ లతో భయాందోళనకు గురవుతున్నామని రైతులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించుకున్నారు. ఆమనగల్లు, తలకొండపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో రీజనల్ రింగ్ రోడ్ దక్షిణభాగం కోసం మార్కింగ్ చేశారు.ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామపంచాయతీలోని గుడితండా గ్రామ రైతులు తమ విలువైన భూములను కోల్పోతామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే గుడితండాలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్ లో మీ భూములు కోల్పోకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు హామీ నిచ్చారు






# ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ఆమనగల్లు విశాలభారతి :** కడ్తాల్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి, వేడుకలు కడ్తాల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, గిరిజన నాయకుడు హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు

# 3 నెలల్లో బీసీ కులగణన చేయండి


**మొదటిపేజీ తరువాయి**

పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకురాగా అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం మూడు నెలల్లో కులగణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ పిటిషన్పై విచారణ ముగించింది. బీసీ కులగణన ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. కుల గణనను బీసీ కమిషన్ సమర్థంగా నిర్వహిస్తుందని తెలిపారు. కమిషన్ ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాంపల్లిలోని యూసఫియన్ బాబా దర్గాలో నిరంజన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బీసీ కమిషన్కు మంచి పేరు వచ్చేలా పని చేసేందుకు యూసఫియన్ బాబా స్థైర్యం ఇవ్వాలని ప్రార్థించినట్లు వెల్లడించారు.

# నిబంధనల ప్రకారమే పీఏసీ ఛైర్మన్ నియామకం

**మొదటిపేజీ తరువాయి**

నేతలతో పీఏసీ ఛైర్మన్కు అభిప్రాయభేదాలుంటే తమకేం సంబంధమని శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్కు లేదని ధ్వజమెత్తారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా బీఆర్ఎస్ నేతల వైఖరి మారలేదని శ్రీధర్ బాబు ఆక్షేపించారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు కొన్ని రోజులు తిరిగారన్న శ్రీధర్ బాబు అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు తమకు తీర్పు ఇచ్చారని వెల్లడించారు.'బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యవ్యవస్థలను కాలరాసింది. కూల్చివేసింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలను తారుమారు చేసి అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న భట్టి విక్రమార్కను ఇబ్బంది పెట్టారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్కు కాకుండా పీఏసీ పదవి ఎవరికి ఇచ్చారో అందరూ చూశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నేతల తీరు ఉంది' అని శ్రీధర్ బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు, సమాజం కోరుకునే విధంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని వెల్లడించారు.



# వరద బాధితులకు అండగా కాంగ్రెస్

- వరద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి: వరద** బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నరసయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో పడి మృతి చెందారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించడంతో మంగళవారం ఆ చెక్కును నరసయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.వరదల కారణంగా మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించిందన్నారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. పంట నష్టంతో పాటు చనిపోయిన పశువులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. నష్టపోయిన కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని, ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ శరవేగంగా ముందుకు దూసుకుపోతోంది

**మొదటిపేజీ తరువాయి**

రాధాకృష్ణారావు ప్రతిమను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు హెచ్సీయూ ఉపకులపతి ప్రొఫెసర్ బీజే రావు, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.బాలసుబ్రహ్మణ్యం, హెచ్సీయూ డైరెక్టర్ డా.ఎస్.వెంకటమ్మ, బిజినెస్ డెవలప్మెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.యు.యుగంధర్, మార్గదర్శి చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ శైలజా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, ప్రఖ్యాత ప్రొఫెసర్ సీఆర్ రావు ప్రపంచం గర్వించదగ్గ ప్రఖ్యాంత గణాంక శాస్త్రవేత్త అని కొనియాడారు. సీఆర్ రావు ఒక మిషన్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రశంసించారు. ఆయన అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు. ప్రొఫెసర్ సీఆర్ రావు స్ఫూర్తి కొత్త తరాలకు అందించాలని అభిప్రాయపడ్డారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, సంపదలో సమాన అవకాశాలు ఉండాలని ఆకాంక్షించారు. కానీ రాజకీయాలు కమీషన్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో రాజకీయాలు అంటే వ్యతిరేక భావనలు ఉన్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రస్తావించారు. వాతావరణ మార్పులు, ఆరోగ్య సంక్షోభం, సామాజిక అసమానతలు సవాళ్లా మారాయని అన్నారు. పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, డేటా విశ్లేషణ సాయంతో అధిగమించవచ్చని పేర్కొన్నారు

# అసెంబ్లీ ఎన్నికల బరిలో అఫ్జల్ గురు సోదరుడు

**మొదటిపేజీ తరువాయి**

దాఖలు చేయనున్నారు. నామినేషన్ల దాఖలకు సెప్టెంబర్ 12వ తేదీతో గడువు ముగియనుంది. మూడో విడత ఎన్నికల్లో భాగంగా సోపోర్ నియోజకవర్గంలో పోలింగ్ జరుగనుంది. అజాజ్ అహ్మద్ గురు 2014లో పశుసంవర్ధక శాఖ నుంచి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల్లో పోటీపై అజాజ్‌ను ప్రశ్నించినప్పుడు, అందరూ ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పుడు తానెందుకు చేయకూడదని ప్రశ్నించారు. తన సోదరుడు అఫ్జల్ గురు సిద్ధాంతాలకు భిన్నమైన ఐడియాలజీ తనదని అన్నారు. తప్పుడు కేసులతో యువకులను పోలీసులు అరెస్టు చేస్తున్నారని, పుణెలో చదువుకుంటున్న తన కుమారుడు షోయిబ్‌ను కూడా తొమ్మిది నెలల క్రితం అరెస్టు చేశారని చెప్పారు. యువకులపై తప్పుడు కేసులకు వ్యతిరేకంగా తాను పోరాటం సాగిస్తానని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జైలులో ఇంజనీర్ రషీద్ కోసం ఆయన కుమారుడు అబ్రార్ రషీద్ ప్రచారం చేశారని, తాను తన కుమారుడి కోసం ఎందుకు ప్రచారం చేయరాదని ప్రశ్నించారు. షోయిబ్ ఎలాంటి తప్పూ చేయలేదని తాను నిరూపిస్తానని, దీనితో పాటు తప్పుడు ఆరోపణలపై కేసులు పెట్టిన అమాయక ప్రజల అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్తానని అన్నారు. 2013లో ఉరితీసిన అఫ్జల్ గురు పేరుతో తాను ఓట్లు అడగనని చెప్పారు.

# శాంతి నగర్ 7వ వార్డు సమస్య ఇకా మారదా..?

**ఇంటి ముందు ఆగిన డ్రైనేజీ నీరు**
**విష జ్వరాలతో లక్షల్లో ఖర్చు**
**ఖమ్మంలో సీరియస్ అన్న చెప్పిన వైద్యులు**

**అనంతగిరి, విశాలభారతి:** మండల పరిధిలోని శాంతినగర్ ఏడవ వార్డులో డ్రైనేజీ నీళ్లు ఆగి వార్డు ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారు. మొన్న కురిసిన భారీ వర్షానికి పై నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు ఎటు వెళ్లలేక ఇంట్లో నీరు చేరి విష జ్వరాల బారిన పడ్డామని సునీత ఆరోపించారు.మా ఇంట్లో జ్వరంతో బాధపడుతున్న ఇద్దరికీ ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు సీరియస్ అని చెప్పడంతో హైదరాబాదులో ఉన్న యశోద హాస్పిటల్ కు తరలించడం జరిగిందని సునీత తెలిపారు. అక్కడ సుమారు రెండు లక్షల పైగా ఖర్చు అయిందని చెప్పుకొచ్చారు. ఇంతటికి కారణం పై నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు కిందకు వెళ్లలేక ఆగి ఉన్న బురద పై దోమలు ఇంట్లోకి చేరి డెంగ్యూ, మలేరియా,




టైఫాయిడ్ వంటి జ్వరాలను తెలపిస్తుందని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి డ్రైనేజీ సమస్య లేకుండా చేయాలని కోరారు.



# సాయుధ పోరులో అగ్గి బావుటా చాకలి ఐలమ్మ



విస్నూర్ దొర ఆగడాలను అడ్డుకున్న వీర వనిత
పోరాట స్ఫూర్తికి నిదర్శనం చాకలి ఐలమ్మ
ఐలమ్మ వర్ధంతి సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి




**విశాల భారతి, పాలకుర్తి :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో చాకలి ఐలమ్మ అగ్గి బావుటా అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కొనియాడారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి, సీపీఎం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**పోరాట స్ఫూర్తికి నిదర్శనం చాకలి ఐలమ్మ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. పాలకుర్తి ప్రజలను పట్టి పీడిస్తున్న విస్నూరు దేశ్ ముఖ్ రాం చంద్రారెడ్డి ఆగడాలను ఎదిరించిన ధీర వనిత ఐలమ్మ అని అన్నారు. సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా ఆమె వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిందని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి జీవితం ఆదర్శమని అన్నారు.

**ఐలమ్మ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చాం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి**

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చామని, ఆమెను ఆదర్శంగా తీసుకునే పాలకుర్తిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఓ మహిళగా కుటుంబ బాధ్యతలను మోస్తూనే తెలంగాణ రైతాంగ పోరుకు ఐలమ్మ జంగ్ సైరన్ ఊదారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని గుర్తు చేశారు. ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. విస్నూర్ దొర అహంకారాన్ని దించి ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఐలమ్మ నిలిచిందని అన్నారు. రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.









తెలంగాణ ఎస్టిమేషన్ కమిటీ సభ్యురాలిగా నియామకం అయిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి

# గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఝాన్సీ రెడ్డి









**విశాల భారతి -రాయపర్తి:**

రాయపర్తి మండలం, గట్టికల్ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా... గట్టికల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని,విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భగవంతుని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరికీ పంటలు బాగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.గ్రామంలోకి వస్తున్న జాన్సమ్మకు ప్రజలు మరియు మహిళాలు కోలాటం సాంస్కృతిక నృత్యలతో, మంగళహారులతో అడుగు అడుగున ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి,రైతుల పంట పొలాల దగ్గరికి వీళ్లి ఆకాల వర్షానికి జరిగిన పంట నష్టాన్ని,రైతులను అడిగి తెలుసుకొని, రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో

బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు సంతోష్ మరియు మండల ముఖ్య నాయకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, విశాల భారతి:** ప్రతి గర్భిణిని గుర్తించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ.డి.డి, ఏ.ఎన్.సి. రిజిష్టర్లను పరిశీలించిన కలక్టర్ గోపలపేట మండలంలో ఉన్న మొత్తం గ్రామాలు, జనాభా ప్రతి నెల సుమారు ఎంతమంది గర్భిణీలు ప్రసవం చేస్తారు వంటి వివరాలు రాబట్టారు. అదేవిధంగా మండల పరిధిలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గోపాల్ పేట పాత తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. కొంత మరమ్మతులు చేయించి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు ఇస్తే ఎలా ఉంటుందని అంచనా వేశారు.

**వ్యవసాయ రుణ మాఫీ కానీ**
**రైతులు దరఖాస్తులు చేసుకోవాలి:**
అంతకు ముందు గోపాల్ పేట మండలం ఎదుట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీ కానీ రైతుల కుటుంబ మ్యాపింగ్ చేస్తుండగా కలక్టర్ పరిశీలించారు. అక్కడికి విచ్చేసిన రైతులతో మాట్లాడి రుణ మాఫీ కాకపోవడానికి ఉన్న ఇబ్బందులను పరిశీలించారు. వ్యవసాయ రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలనీ సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరిచేశాక డబ్బులు జమ అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.




# పివి స్మృతివనం పనులు త్వరగా చేపట్టాలి

**హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**భీమదేవరపల్లి విశాల భారతి:** మండలంలోని మాజీ ప్రధాని పివి నరసింహారావు స్వగ్రామం వంగర గ్రామాన్ని మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. పివీ స్మారకార్థం నిర్మిస్తున్న స్మృతి వనం నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పివి స్మృతి వనాన్ని చేపడుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసే మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. ఆడిటోరియం ,యంపీ థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం, విగ్రహాలు తదితర పనులకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు చేశారు.పక్కనే ఉన్న వంగర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వసతులను పరిశీలించారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది హాజరు పట్టికను మందులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకుసూచించారు. అనంతరం ముల్కనూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మత్తు టాయిలెట్స్ నిర్మాణం విద్యుత్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో డిఇఓ వాసంతి డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి ఆర్డీవో వెంకటేష్, మండల ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, కార్యదర్శి మధు,డా. రెహమాన్,డా రూబీనా, జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఆత్మహత్య నివారణ సదస్సు

**సూర్యాపేట, విశాలభారతి :** ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో గల పాలిటెక్నిక్ కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య నివారణ పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ షేక్. అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత గారు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని ,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫౌండేషన్ సభ్యులు ఇక్బాల్,భాస్కర్ , జావిద్ ,ప్రసాద్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నీ అవినీతిపై చర్చకు సిద్ధమా చౌరస్తాకురా

- ఎంపీటీసీ చేతిలో చిత్తుచిత్తు ఓడిపోయిన నీకు మాట్లాడే నైతిక హక్కు లేదు
- అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసావు
- నీ మోసం భరించలేక ప్రజలు నాకు పట్టం కట్టారు..
- బిఆర్ఎస్ హయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు కట్టబెట్టింది మర్చిపోయారా..
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఫైర్.



**వనపర్తి, విశాలభారతి:** నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశావ్ నీ అవినీతిపై చర్చకు సిద్ధమా చౌరస్తా కురమ్మని సవాల్ విసిరారు. మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాహుల్ గాంధీకి లేఖ రాయడం పట్ల తప్పుపట్టారు. అయినా అసెంబ్లీ సాక్షిగా సెల్ఫీ కౌంటర్ ఇచ్చామని గుర్తు చేశారు. నిబద్ధతతో కలిగి ఉన్న రాజకీయ నాయకులను ప్రలోభాలకు గురిచేసి వారిని పార్టీలో ఫిరాయింపుకు ప్రోత్సహించిన సంస్కారం బిఆర్ఎస్ పార్టీ దేనిని గుర్తు చేశారు. 2014 , 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన నాయకులను బిఆర్ఎస్ లో చేర్చుకొని మంత్రి పదవులను కట్టబెట్టింది మీరు కాదని ప్రశ్నించారు. ఆ తరణంలో కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులకు ఎందుకు లెటర్ రాయలేదని, పెన్ను లేక పోలేదా పెన్నులో ఇంక్ లేదా లేక కేసీఆర్ అంటే భయంతో లెటర్ రాయలేదని హితువు పలికారు. పార్టీలలో పనిచేస్తున్న నాయకులను పార్టీ ఫిరాయింపులకు తెరలేపిన ఘనత మీదేనని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ లాగా విలువల్లేకుండా కాంగ్రెస్ పార్టీ లేదని, స్వాతంత్రం నుంచి ఎన్నో పర్యాయాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మీలాంటి నాయకులు లెటర్లు రాస్తేనే చెక్కబెట్టే సంస్కారం కాంగ్రెస్ పార్టీ కాదని. క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు సరిగా వ్యవహరించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, న్యాయస్థానాలను గౌరవిస్తూ ,తీర్పును స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందని ఆయన వెల్లడించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అవినీతి బాగోతాలు బయట పెట్టేందుకు సమయం దగ్గరలో ఉందని మాట్లాడారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఘోరమైన పరాజయం పాలైన గతి మళ్లీ స్థానిక సంస్థ ఎన్నికల్లో పడుతుందని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ నక్క రాములు సత్యనారాయణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని దీవెనలు ప్రజలకు అందాలి

**గోలి శ్రీనివాస్ రెడ్డి**

**ఆమనగల్లు, విశాల భారతి :** కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు గణనాథుని దీవెనలతో సుఖశాంతులను అందించాలని, ప్రజలందరినీ చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడిని ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రార్థించారు. మంగళవారం జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో బుద్దినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కంటం వెంకటయ్య, భక్తబృందం సిబ్బంది పాల్గొన్నారు. ఆమనగల్లు భక్త మార్కండేయ యువజన సంఘం ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సంఘం నాయకులు ఎంగలి రమేష్, రమ్యశ్రీ దంపతుల ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయ పూజారి శరత్ ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, యువజన సంఘం అధ్యక్షులు ఎం రవి, చెరుకు రవి ,ఎంగలి ప్రసాద్ చిలువేరు వాసుదేవ్ చెరుకు వెంకటయ్య తదితరులు.





# వరద బాధితులకు ఫ్యాన్లు సాయం

**వన్నెల్( కే )గ్రామ యువకులు**

**ఆర్మూర్, విశాల భారతి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా ముంపునకు గురైన విషయం తెలిసిందే. వారిని ఆదుకోవడానికి నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం వన్నెల్ (కే) గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు. సేకరించిన లక్ష రూపాయల నగదును ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రాకాసి తండా లోని 77 కుటుంబాలకు ఫ్యాన్లను ఇవ్వడం జరిగిందనితెలిపారు. వీరిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్గుల శ్రీకాంత్, అనంతుల శ్రీను, డాక్టర్ సాయి, గజానంద్, జి. హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ టెంపుల్ నిర్మాణ పనులు ప్రారంభం

**ఆమనగల్లు విశాలభారతి :** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం స్లాబు నిర్మాణం పనులను మంగళవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, దేవాలయం చైర్మెన్ దావ ప్రతాప్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీపాల్, నాయకులు దావ ధనుంజయ, దావ అనంతరాములు, దావ యాదగిరి, దావ రవికుమార్, కమటం రవీందర్, నర్సింహ, మహేష్, శ్రీకాంత్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులను నిండా ముంచిన గోదావరి

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. వర్షాలు అధికంగా కురవడంతో వాగులు, వంకలు, పొంగి పొరలి గోదావరి ఉరుకులు పరుగులు పెడుతుంది. మిర్చి రైతులు మిర్చి మొక్క పాదు వేసుకున్నప్పటికీ భారీ వర్షాలు రోజు కురవడంతో సాగు చేసుకున్న మిర్చి పంటను గోదావరి నిండా ముంచింది. చేసేది ఏమీ లేక మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పేరూరు గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో గోదావరి నీటిమట్టం 17.6 80 మీటర్లకు చేరుకుంది. మర్రి వాగు బ్రిడ్జి నిండా మునగడంతో పేరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి వేగంగా పెరుగుతుండటంతో ముప్పు ప్రాంత గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, గోదావరి వైపు వెళ్లకూడదని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణా ప్రసాద్ బార్కెట్లు ఏర్పాటు చేశారు.



# నాణ్యమైన వసతి భోజనం అందించాలి

**తహసిల్దార్ లలిత**

**ఆమనగల్లు,విశాలభారతి :** గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతి భోజనం అందించాలని ఆమనగల్లు తహసిల్దార్ లలిత అన్నారు. మంగళవారము ఆమె వసతి గృహ వార్డెన్ గోపాల్ తో కలిసి వివిధ తరగతి గదులను, వంటశాల పరిసరాలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వస్తున్నారా అని వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రోజువారిగా అందిస్తున్న మెనూ,రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోనే సమస్యలు చేపట్టాల్సిన పనులు కావలసిన సామాగ్రి తదితర వివరాలను తెలుసుకొని, వాటి నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

**ఇండ్లు కోల్పోయిన పోయిన వారికి**
**ఆర్థిక సహాయం**
నేడు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మార్వో తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కోల్పోయిన 5మంది బాధితులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తారని తహాసిల్దార్ లలిత పేర్కొన్నారు.



# దొరలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

**మునుగోడు విశాల భారతి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రజకుల వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు రేవెల్లి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమికోసం , భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రజకుల వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు రేవెల్లి అంజయ్య, మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, తదితరులు పాల్గొన్నారు

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
జనరల్ న్యూస్
బుధవారం, 11.09.2024
హైదరాబాద్




# 'హలో మత్స్యకార... చలో ఇబ్రహీంపట్నం'

- మత్స్యకార్మిక సంఘం వాల్ పోస్టర్ ఆవిష్కరణ'
- పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** మత్స్య వృత్తి రక్షణ, వారి ఉపాధి, జీవిత భద్రతపై ఈనెల 25న ఇబ్రహీం పట్నంలో జరిగే టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర సదస్సుకు ప్రజలు తరలిరావాలని ఆ సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌ను తొర్రూరులోని క్యాంపు ఆఫీసులో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల రాష్ట్ర సదస్సు జయప్రదం కావాలని ఆక్షించారు. అదేవిధంగా మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందని, చేప పిల్లలను ఉచితంగా అందిస్తోందన్నారు. కార్మికుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ మాట్లాడుతూ చెరువులను, కుంటలను కబ్జాల నుంచి, కాలుష్యం భారి నుంచి రక్షించాలన్నారు. మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ ముదిరాజ్, సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు పి.కొండల్, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, మంచాల మండల గౌరవ అధ్యక్షులు చింతకింది చక్రపాణి, మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి కావలి రాములు, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కావలి లక్ష్మయ్య, కర్నాటి వెంకన్న, బి.శంకరయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మనోధైర్యంగా ఉండటానికి ఉపయోగపడతాయి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ, విశాల భారతి:** క్రీడలు అనేవి కేవలం ఫిట్‌నెస్ కోసమే కాదు, జీవితంలో మనకు ఎదురుదెబ్బలు తగిలినప్పుడు వాటిని తట్టుకొని నిబ్బరంగా మనోధైర్యంగా ఉండటానికి ఉపయోగపడతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి బాల్కొండ (బాల్కొండ, ముప్కాల్,మెండోరా) మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయనతో పాటు వ్యాపార వేత్త దయానంద రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ అంతర్ పాఠశాల క్రీడా పోటీలు రాష్ట్ర స్థాయి పోటీలలాగా గొప్పగా ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.ఇంట్లో పండుగ లాగా ఈ క్రీడోత్సవాలను జరుపడానికి కృషి చేసిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పిఈటి బృందానికి అభినందనలు తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి రాష్ట్ర,దేశ స్థాయిలో ఆడిన వారిని స్పూర్తిగా తీసుకోవాలని కోరారు. రాజ్ కుమార్, మల్లేష్‌లాంటి క్రీడా ప్రేమికులు ఉండటం వల్లనే ఇంకా క్రీడలు గొప్పగా నిర్వహిస్తున్నారు. క్రీడలు సజీవంగా ఉండటానికి మీ కృషి ఇలాగే ఉండాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని,అన్నింటిని సమానంగా తీసుకోవాలని,అప్పుడే స్పోర్టింగ్ స్పిరిట్ విద్యార్థుల్లో అలవడుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా మీ పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ఉపాధ్యాయ బృందం,పిఈటిలు, సుమారు 30 ప్రవేట్,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నీలం మధు నివాళి

- చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**పటాన్ చెరు,విశాలభారతి:** తెలంగాణ తొలి భూపోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.
చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వి.నారాయణ రెడ్డి, పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ, మురళీ, వెంకటేశ్, సత్యా నారాయణ, బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- కార్పొరేటర్ కళ్లెం.



**ఎల్బీనగర్ ,విశాలభారతి:** తెలంగాణ వీరవనీత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చింతలకుంట లోనీ చాకలి ఐలమ్మ విగ్రహానికి హయత్నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగి దండాలు పెట్టే రోజుల్లో శివంగిలా గర్జించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** బానిస బతుకుల విముక్తి కోసం కృషి చేసిన మహోన్నత మానవతామూర్తి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , డిసి యాదయ్య.

**ఎల్బీనగర్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి హయత్ నగర్ బాతుల చెరువు వద్ద గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనమునకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా బాతుల చెరువు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా చేస్తూ, అదే విధంగా బాతుల చెరువు చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ యాదయ్య , డిఈ దామోదర్, పున్న నాయక్ , గుడి చైర్మన్ శ్రీనివాస్ , మాన్సూన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చింతలకుంట లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహం విగ్రహానికి నివాళులర్పిస్తున్న బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

# హరీష్ రావుకు పీఏసీ చైర్మన్ ఇస్తేనే ప్రతిపక్షమా..?

- పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ సంచలన కామెంట్



**విశాలభారతి, శేరీ లింగంపల్లి:** హరీష్ రావుకు పీఏసీ చైర్మన్ ఇస్తేనే ప్రతిపక్షమా..? అంటూ ఇటీవల పీఏసీ చైర్మన్ గా ఎన్నికైన అరికెపూడి గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన ఓ టీవీ ఛానల్ ప్రతినిధితో మాట్లాడాతూ.. తాను ప్రతిపక్షంలో ఉన్నాను పీఏసీ చైర్మన్ పదవి ఇస్తే తనపై విమర్శలు చేసే వారికి ఇదే నా సవాల్.. చేస్తూ..దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఛాలెంజ్ విసిరారు.నేను ఎలాంటి పరిణామాలకైనా సిద్ధంగా ఉన్నానని,దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఛాలెంజ్ చేశారు.బీఆర్ఎస్ నేతలు పదేళ్లు ఏం వెలగపెట్టారో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు.ఎలాంటి పరిణామాలకైనా తాను సిద్ధమని మరో మారు ప్రకటించారు.సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని గుర్తు చేశారు. ధార్మికతకు సంబంధించిన శాలువానే తనకూ కప్పారన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచాను. అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తాను అని అన్నారు. కాగా,తాను గాంధీ ఇటీవల కాంగ్రెస్ లో చేరారని వార్తలు వినిపించాయి. ఆయనకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో గాంధీ స్పందిస్తూ పై వ్యాఖ్యలు చేశారు.హరీష్ రావుకు పీఏసీ చైర్మన్ పదవి ఇస్తేనే ప్రతిపక్షంగా భావిస్తారా.. వేరే వాళ్లకు ఇస్తే ఒప్పుకోరా అని గాంధీ సూటిగా ప్రశ్నించారు.



# 'విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పాఠశాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల నిర్మాణంపై డీఈవోతో మాట్లాడారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం, టాయిలెట్స్ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. అనంతరం ఎల్లమ్మగుడి వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# కంగ్రాట్స్..మహేషన్న

- టిపిసిసి చీఫ్ కు కలిసిన కాంగ్రెస్ నేత 'కాట'

**పటాన్ చెరు,విశాలభారతి:** టీపీసీసీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాట శ్రీనివాస్ గౌడ్ మంగళవారం మహేష్ గౌడ్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి, శాలువతో సన్మానించారు, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సా శ్యామ్ రావు, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్లు మున్నా, కొల్లూరి మల్లేష్, అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రవీందర్, పటాన్ చెరు మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మన్నె రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలను దర్శించుకున్న చైర్మన్ పాండు

- గణనాథునికి ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని..భారతి నగర్ డివిజన్, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకున్నారు. ఆయా మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు దాసు తదితరులు పాల్గొన్నారు.







# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

- శుభాకాంక్షలు తెలిపిన గాలి అనిల్ కుమార్

**పటాన్ చెరు,విశాలభారతి:** టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, అమీన్ పూర్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, పటాన్ చెరు అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, తెల్లాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రవీందర్, కౌన్సిలర్లు మున్నా, కొల్లూరు మల్లేష్ ముదిరాజ్, సదువు మల్లేష్ ముదిరాజ్, యూసుఫ్ అలీ, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ప్రవీణ్ నేత, భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, శివానందం, కుమ్మరి మహేష్, అనిల్ గౌడ్, మన్నె రవీందర్, తెల్లాపూర్ మైనారిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన గాలి అనిల్ కుమార్..**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్లలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. టిపిసిసి సారథిగా నూతనంగా నియమితులైన సందర్భంగా మహేష్ గౌడ్ కు గాలి అనిల్ కుమార్ అభినందించారు.



## ర్మ గడ్డ తండాలో పోషణ అభియాన్

**▶ సూపర్ వైజర్ శ్రీదేవి**

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం ధర్మ గడ్డ తండా గ్రామ పంచాయతీలో పోషణ మాసం సదస్సు సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నపిల్లల నుండే అన్ని పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి, గర్భిణీలు ప్రతిరోజూ మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి, బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టాలి, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి ఏడవ నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలి, అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం రోజుకు 100 గ్రాముల చొప్పున ఇవ్వాలి, గర్భిణీ స్త్రీలు రోజువారి ఆహారంలో తప్పనిసరిగా పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, తీసుకోవాలి, బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో కూడిన ఆహారం ఇవ్వాలి, చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి అంటే అందుబాటులో ఉండే ఆహార పదార్థాలలో 24 రకాల ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బాలింతలకు, తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వరప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీలత శావీరి, ఆశాలు ఎలేంద్ర, మాజీ సర్పంచ్ సునీత, అంగన్వాడి ఉపాధ్యాయులు స్వరూప, సుజాత, హెల్పర్ నాగమణి, మరియు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్ర నలుమూలల ప్రతి ఒక్క పౌరులు ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ ములుగు ఆదేశాల మేరకు తొర్రూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి /ఎయిడ్స్ పై అపోహలు తొలగిపోవాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వివరించారు. తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవి ఎవరికైనా సోకవచ్చునని, మన స్థితి మనకు తెలుసుకోవాలంటే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. సలహాలు, సూచనలకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు, మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మానిటరింగ్ అధికారి రాయిశెట్టి యాకేందర్ అవుట్ రిచ్ వర్కర్లు మంగళపెల్లి బాలాజీ, బండారు పద్మ, వెలిశాల శ్రీనివాస్, హేచ్చమ్మ, సాలేహ, ప్రసాద్, తారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన
## ధీరవనిత చాకలి ఐలమ్మ



**చిగురుమామిడి, విశాల భారతి** భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పు కనిక,మహిళలోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని నవాబుపేట రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు, హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ వరుకోలు సంతోష్ కుమార్ తెలిపారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వరుకోలు సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని పేర్కొన్నారు.సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రజక సంఘం సభ్యులు వరుకోలు పోచయ్య,వరుకోలు కొమురయ్య,పున్నం నర్సయ్య, వరుకోలు వెంకటేష్ వరుకోలు కనకయ్య తదితరులు ఉన్నారు.



## వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**తొర్రూరు, విశాలభారతి:** జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారులు పల్లెర్ల రమేష్, రజనీకాంత్, వస్తం లక్ష్మణ్ నియోజకవర్గ నాయకులు మండల నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ మాట్లాడితు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీని పాలకుర్తి నియోజకవర్గంలో బలంగా ప్రజల్లోకి ముందుకు తీసుకువెళ్లాలని అందరూ సహకరించాలని మరియు మీతో పాటు కొత్త నాయకత్వాన్ని తయారుచేసి అధినేత ఆశయాలను జనసేన సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకువెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ సలహాదారులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, అందరు కూడా సానుకూలంగా స్పందించి జనసేన జెండా పాలకుర్తిగా నియోజకవర్గంలో ఎగరవేయడానికి అందరం సిద్ధంగా ఉన్నామని అన్ని మండలాల్లో కమిటీలు వేసి జన సైనికులను తయారు చేయాలని నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ని కోరారు.

# హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ హైడ్రామా

**▶ తల్లోజు ఆచారి**



**వనపర్తి, విశాల భారతి::** రుణమాఫీ అంశాన్ని పక్కకు నెట్టి హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ హైడ్రామా ఆడుతుందని జాతీయ ఓబిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. బీజేపీ వనపర్తి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో సభ్యత్వ ఇన్చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథి జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ... రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయించాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా వనపర్తి అసెంబ్లీలో 63,000 మంది బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేశారని ప్రతి ఓటరు కూడా బిజెపి ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండేలా బూత్ లెవెల్, శక్తి కేంద్రం, ఆ పై స్థాయి నాయకులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైడ్రా విషయంలో బిజెపి పార్టీ స్పష్టమైన నిర్ణయంతో ఉన్నదని చిన్న చిన్న ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న పేదల ఇల్లు కులగొట్టడం బిజెపి వ్యతిరేకిస్తుందని ఆకాశ హార్మ్యాలు, కాలేజీలు,ఫామ్ హౌజులు నిర్మించుకున్న బడా బాబుల పైన తీసుకున్న చర్యలను బిజెపి స్వాగతిస్తుందని కెసిఆర్ ప్రభుత్వంలో కూడా మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమ నిర్మాణాలని తేల్చి ఒకటి అర కూల్చివేసి కెసిఆర్ కుటుంబీకులను కలిసి సెటిల్మెంట్ చేసుకుంటే కూల్చివేతలు ఆగిపోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొన్ని నిర్మాణాలు కూల్చివేసి భయభ్రాంతులకు గురిచేసి సెటిల్మెంట్ చేస్తున్నాడని అన్నారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా సభ్యత్వ ఇంచార్జి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

**▶ గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం**

**బెల్లంపల్లి విశాల భారతి** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ

**వాజేడు, విశాలభారతి:** వీరనారి తెలంగాణ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు భువనగిరి సాయి వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తలడి ఆది నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఐలమ్మ ఆశయ సాధన కోసం రజకులంతా ఏకధాటిగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధిలో వెనుకబాటుతనానికి గురవుతున్న రజకుల కోసం పాలక ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేయాలనిసాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రసాద్, వేములవాడ మల్లికార్జున్, కల్లూరు సతీష్ వేములవాడ నాగేశ్వరరావు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం నడుం బిగిద్దాం

**చిగురుమామిడి విశాల భారతి** బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రములో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నిర్వహిస్తూ ఘన నివాలర్పించారు. చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పుటల్లో మొక్కవోని ధైర్యానికి, సాహసానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని, ఆ వీర నారి ఆశయ సాధనకు తెలంగాణ సమాజం నడుం బిగించాలన్నారు. భూమి కోసం,భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కొనసాగిన రణములో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణమని,ఎంతో మంది నారిమణులకు వీరత్వపు గోరుముద్దలు తినిపించిన విప్లవ నారిగా కీర్తించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ నాయకులు చిట్టిమల్ల రవీందర్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్‌కు
## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ఆర్మూర్,విశాల భారతి.** పీసీసీ రథ సారథిగా ఇటీవల నియమితులైన నాయకులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని ఆయన నివాసములో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పట్టు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, మాజీ సర్పంచ్ కొంగి సదాశివ్, మాజీ కౌన్సిలర్ పూల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు దేగం రంగోనీ శ్రీనివాస్ గౌడ్, జిమ్మీ రవి, అజ్జు భాయ్, ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

**ఆర్మూర్,విశాల భారతి.** గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిజామా బాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఇతర అధికారులతో కలిసి మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాయేర్ బిన్ హందన్ లతో కలిసి నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశృతులు జరగకుండా ఆనందోత్సవాల నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని వినాయక కమిటీలకు సూచించారు. నిజామాబాద్ తో పాటు బోధన్, ఆర్మూర్ పట్టణాలలో సైతం నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన ఏర్పాట్లు ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంత కావడం, రోడ్డు ప్రమాదాల గురి కావడం లాంటి ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. ముకరంద్, బోధన సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, పంచాయతీరాజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**▶ పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ**

**▶ గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీడీవో, ఎంపీవో**

**పినపాక, విశాలభారతి :** గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పినపాక తాసిల్దార్ సూర్య సూర్య నారాయణ అన్నారు. మంగళవారం ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు తో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాలైన చింతల బయ్యారం, టీ కొత్తగూడెం, రావిగూడెం గ్రామాల వద్ద గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక సెక్రటరీలతో మాట్లాడి తీసుకుంటున్న సహాయక చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఆదినారాయణ, సాంబశివరావు, జైపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల
## ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి::** జిల్లాలోని అంగన్వాడీ భవనాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడి భవనాల్లో మరుగుదొడ్లు, తాగు నీటి వసతి తో పాటు పెయింటింగ్ ఇతరత్రా సదుపాయాల ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. ఇందుకు అవసరమైన అంగన్వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని సి.డి.పి. ఓ లను ఆదేశించారు. మరుగుదొడ్లు లేని 55 భవనాల్లో మరుగుదొడ్లు, 6 భవనాల్లో తాగు నీటి సౌకర్యం కల్పించాలని వీటితో పాటు కొన్ని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించేందుకు ప్రతిపాదనకు ఇవ్వాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కింద పనులు మంజూరు చేసి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటి బిల్లులు సమర్పించాలని, ఈ నెలాఖరు వరకు అన్ని బిల్లులు చెల్లింపు అయ్యే విధంగా జిల్లా ప్రణాళిక అధికారితో సమన్వయం చేసుకోవాలని ఈ.ఈ పంచాయతీరాజ్ ను సూచించారు. కొత్తకోట మోడల్ స్కూల్ అదనపు గదులకు అవసరమైన తక్షణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీరు మల్లయ్య, జి.సి.డి.ఓ శుభలక్ష్మి, పి.డి డి ఆర్ డి ఓ ఉమాదేవి, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
బుధవారం,
11.09.2024
హైదరాబాద్




## ఎమ్మెల్యే మల్లారెడ్డి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**బోడుప్పల్ ,విశాలభారతి:** బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ ప్రెసిడెంట్ మందా సంజీవ రెడ్డికి కెసిఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడటంలో భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు కెసిఆర్. అటు మల్లారెడ్డికి సోషల్ మీడియాలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతిలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.

# యువత వ్యసనాలకు లోనుకావద్దు

- యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది




**సూర్యాపేట, విశాల భారతి** సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులతో మాట్లాడినారు. డ్రగ్స్ నిర్మూలనలో యువత ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో యాంటీ డ్రగ్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని, విద్యాసంస్థల్లో ఈ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలని, అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. డ్రగ్స్ తీసుకుంటే చదువులో, పరీక్షల్లో చురుకుగా ఉంటారని మభ్య పెడతారని, ఇలాంటివి అస్సలు నమ్మవద్దని , మత్తులోకి దింపి జీవితం నాశనం చేస్తారని గ్రహించాలి అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ లో సంప్రదిస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు అని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్వి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్,ఎస్ఐ లు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి

**నాచారం,విశాలభారతి:** వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ, చండియా నగర్, వెంకటరమణ కాలనీ, బ్రాహ్మపురి కాలనీలోని వివిధ మండపాల వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి సాయం

**పాలకుర్తి, విశాలభారతి:** మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని ఓ మృతుడి కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన యువకులు అండగా నిలబడ్డారు. గ్రామంలోని చెందిన దయ్యాల రామయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆ గ్రామానికి చెందిన యువకులు కోతి సుధాకర్, రాజు తాళ్లపల్లి, బెల్లపురి కుమార్, తాళ్లపల్లి ప్రసాద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల సన్న బియ్యం బ్యాగ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల దేవేందర్, దయ్యాల హరీశ్, పెండెల అశోక్ పాల్గొన్నారు.



## ఫార్మసీ విద్యార్థులకు గీతంలో ఉత్తేజకర పోటీలు

**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం 2024 (ఈనెల 25న) పురస్కరించుకుని ఫార్మసీ విద్యార్థుల కోసం ఆకర్షణీయమైన పోటీలను నిర్వహించాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సంకల్పించింది. ఈ పోటీలలో వ్యాస రచన, పోస్టర్ ప్రదర్శన, మౌఖిక ప్రదర్శన, క్విజ్ వంటివి ఉంటాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఫార్మసిస్టులు కీలక భూమిక పోషిస్తున్న విషయాన్ని ప్రస్ఫుటం చేసే లక్ష్యంతో వీటిని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. గుర్తింపు పొందిన పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ఫార్మసీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని డాక్టర్ శివకుమార్ తెలియజేశారు. వ్యాస రచన పోటీలలో పాల్గొనేవారు ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర, టెలిఫార్మసీ వంటి అంశాలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. సురక్షితమైన ఔషధ వినియోగ పద్ధతులు, గ్రామీణ ఆరోగ్యంలో అంతరాన్ని తగ్గించడం, మానసిక ఆరోగ్యానికి ప్రపంచ సహకారం వంటి విషయాలపై పోస్టర్ ప్రదర్శనను రూపొందించవచ్చని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య విధానం, ఇతర సంబంధిత రంగాలలో ఫార్మసిస్టుల నాయకత్వంపై మౌఖిక ప్రదర్శన చేయొచ్చన్నారు, ముగ్గురు లేదా నలుగురు జట్టుగా (విడివిడిగా పేర్లు. నమోదు చేసుకోవాలి) గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ప్రత్యక్షంగా నిర్వహించే క్విజ్ పోటీలలో పాల్గొనాలని చెప్పాడు. ఆసక్తి గల ఫార్మసీ విద్యార్థులు తను ఎంట్రీలను gpsa_hyd@gitam.in ఈమెయిల్ ద్వారా సమర్పించాలని, విజేతలకు ఉత్తేజకర బహుమతులు, అవార్డులను ప్రదానం చేస్తామని ప్రొఫెసర్ శివకుమార్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థి సమన్వయకర్తలను (7330 778 199 లేదా 89777 14744) సంప్రదించాలని సూచించారు.

## రుణమాఫీ కోసం రేషన్ కార్డు లేని వారి దరఖాస్తుల స్వీకరణ



**వేల్పూర్ విశాల భారతి** ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డు లేని వారి కుటుంబం సభ్యుల గుర్తింపు కోసం వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో దరఖాస్తులు స్వీకరించినట్లు ఏవో శృతి తెలిపారు. సభ్యుల నిర్ధారణానంతరం రుణమాఫీ కొరకు అర్హులుగా గుర్తింపు పొందుతారని ఆమె అన్నారు. పడగల్ పోచంపల్లి గ్రామాల రైతులు 300 వరకు ఇట్టి గుర్తింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. పడగల్ ఏఈఓ శ్యామ్, షబ్బీర్, దరఖాస్తులను స్వీకరించారు.



## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు

**సూర్యాపేట, విశాల భారతి** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** చాకలి ఐలమ్మ తెలంగాణ ధైర్య సాహసాలకు ప్రతీక అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మూసాపేట్ లోని ఆమె విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి రజాకారుల గుండెల్లో వణుకు పుట్టించిన ధీర వనిత అని రమేష్ కొనియాడారు. నేటి సమాజంలో మహిళలందరూ చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , తూము వినయ్, తూము వేణు,తూము సంతోష్, చున్ను పాషా, సందీప్ సచిన్, స్వరూప, కర్రెమ్మ,మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానం

**సూర్యాపేట, విశాలభారతి** టీపీసీసీ అధ్యక్షునిగా ఇటీవల నూతనంగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణా రెడ్డి, గట్టు శ్రీనివాస్, దారావత్ వెంకన్న నాయక్, ఎడ్ల వీరమల్లు యాదవ్, జనార్ధన్ రెడ్డి, భాస్కర్ నాయక్, రవి నాయక్ ఉన్నారు.




## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, విశాలభారతి:** ప్రభుత్వ వైద్యశాలలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మణుగూరు సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం నాడు మణుగూరులో ఉన్న వంద పడకల ఆసుపత్రి సూపరిండెంట్ సునీల్ కి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశాలలో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని నాలుగు నెలల జీతాలు పెండింగ్లో ఉండటం వలన కుటుంబాలు గడవక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) ఎంతమందికి కట్టారో ఎంతమంది కట్టలేదో అర్థం కాని సమస్యగా ఉన్నదన్నారు. ఈఎస్ఐ కార్డులు ఇవ్వకుండానే కార్మికుల జీతం నుండి నాలుగు శాతం కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి జీతాలు చెల్లించని యెడల కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళనకు సిద్ధమవుతారని తెలిపారు. కార్యక్రమంలో మణుగూరు ఏరియా కార్యదర్శి బి మల్సూర్ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, వైద్యశాల కమిటీ నాయకులు, సంధ్య, మనీ, ఝాన్సీ, ముత్తయ్య, జోష్ణ, మీనా తదితరులు పాల్గొన్నారు.



## రజాకర్లను గడగడలాడించిన వీర వనిత ఐలమ్మ

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని శివ గౌరీ రజక యువసేన ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు .ఇందులో భాగంగా చాకలి ఐలమ్మ రజాకర్ లను గడగడలాడించి దొరల సామ్రాజ్యాన్ని నేల మట్టం చేసిందని ఆమె చేసిన ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివ గౌరీ రజక సేనా సభ్యులు కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రజాకార్ల గుండెల్లో వణుకు పుట్టించిన ధీరవనిత ఐలమ్మ

- కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మూసాపేట్ ధోబీ ఘాట్లోని ఆమె విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మూసాపేట్ మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్,పగడాల బాబు రావు లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని, రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసిందని, ఆమె పోరాట స్ఫూర్తిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నోముల సుందర్, శంకర్, యాదగిరి , స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి రజక సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భూమి కోసం విముక్తి కోసం చేసిన పోరాటం మరువలేనిదని ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమెల నర్సయ్య, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి,చెలిమెల శ్రీనివాస్, సురేందర్ గౌడ్,బొక్కల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడుని కలిసిన పిప్రి గౌడ్ సంఘం సభ్యులు



**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామం కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ రాజేందర్ గౌడ్ సంఘం సభ్యులు ఇటివలే తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కూమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గౌడ్ సంఘం సభ్యులు మహేష్‌కూమార్ గౌడ్ ను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ భీమ్‌గల్ మండలం రహత్ నగర్ గ్రామానికి చెందిన ఆయన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులు కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. పార్టీలో ఆయన ప్రయాణం ఎన్ఎస్యుఐ విద్యార్థి నాయకుడుగా మెదలై,అప్పటి నుండి పార్టీలో క్రమశిక్షణతో ఎదుగుతూ ఇప్పుడు పిసిసి అధ్యక్షుడిగా నియమితులయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సుదర్శన్ గౌడ్,శేఖర్ గౌడ్,సురేందర్ గౌడ్, లింగ గౌడ్,వినోద్ గౌడ్,గంగాధర్ గౌడ్, రాకేష్ గౌడ్,దినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు ఎకరాలు హెచ్ఎండిఏకి కేటాయించాలి




- ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన మందాడి

**కూకట్ పల్లి, విశాలభారతి:** కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని 9వ ఫేస్ లోని 2.75 ఎకరాల పార్కు స్థలం అలాగే మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాల స్థలమును హెచ్ఎండిఏ కి కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వీటి అభివృద్ధి కొరకై అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవ తీసుకున్నారని అనంతరం ఎన్నికలు రావడంతో పనులు జాప్యం అయ్యాయని,త్వరితగతిన ఈ స్థలాలను హెచ్ఎండిఏకి కేటాయిస్తే ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.



# 92 వేలకు లడ్డును దక్కించుకున్న శ్రీనివాస్ చౌదరి


**కూకట్ పల్లి విశాల భారతి:** గణనాథుడి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని శ్రీనివాస్ చౌదరి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి అపార్ట్మెంట్ లో నిర్వహించిన గణపతి లడ్డు వేలం పాటలో అదే అపార్ట్మెంట్ కు చెందిన శ్రీనివాస్ చౌదరి రూ. 92 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో శ్రీనివాస్ చౌదరి, రజిని దంపతులు కూతురు వికాసిని, కుమారుడు శ్రీ ముకుంద్ చౌదరి పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి వస్త్రాలు నామాల శ్రీధర్ గౌడ్ రూ. 22 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి కుటుంబాలకు ఆ గణనాథుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయని, వినాయకుడి కృపతో అష్ట ఐశ్వర్యాలు, సుఖఃసంతోషాలు కలగాలని కమిటీ తరపున కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ రెసిడెన్సి అధ్యక్షుడు మురారి రావు , మహేందర్ నాయక్, నాగరాజ్ యాదవ్, శివప్రసాద్ శ్రీనాథ్, వాసు, సుమన్, విజయ్, చైతన్య కుమార్ రెడ్డి, శ్రీహరి, గోపి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ చౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సెట్ పరీక్షలు ప్రారంభం

- టీజీ సెట్ పరీక్ష పాస్ వర్డ్ ను విడుదల చేసిన ప్రో.లింబాద్రి

**సికింద్రాబాద్,విశాలభారతి:** లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అవసరమైన అర్హత పరీక్ష తెలంగాణ సెట్ 2024 పరీక్షలను మంగళవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి ప్రారంభించారు. ఓయూలో గల టీజీ సెట్ కార్యాలయంలో పరీక్షల ప్రశ్నాపత్రం కీ పాస్ వర్డ్ ను ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, టీజీ సెట్ కన్వీనర్ ప్రొ.జి. నరేష్ రెడ్డి తో కలిసి విడుదల చేశారు. ఈ పరీక్ష రాసేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి. సిద్దిపేట్, మహబూబ్ నగర్, వరంగల్, ఖమ్మం సహా జిల్లాల్లో 24 కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ప్రొ. నరేష్ రెడ్డి తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. నిష్పక్షపాతంగా, పారదర్శకత, కచ్చితమైన నిబంధనలతో పరీక్ష నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. సెట్ కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ 12 వరకు జరగనున్న ఈ పరీక్షలకు మొత్తం 33,764 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. మొదటి సెషన్ లో జరిగిన పరీక్షలకు 75.5% మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి. మల్లేశం, ప్రొ. శ్రీనగేశ్, ప్రొ. శ్రీరాం వెంకటేశ్, ప్రొ. ఐ. పాండురంగారెడ్డి, ప్రొ. సయ్యదా తలత్ సుస్తానా,ప్రొ. కరుణసాగర్, ప్రొ. చెన్నప్ప, టీజీ సెట్ పూర్వ సభ్య కార్యదర్శులు ప్రొ. బి. రాజేశ్వర్ రెడ్డి, ప్రొ. నకులారెడ్డి, ప్రొ. పి. యాదగిరి స్వామి, ప్రొ. బి. యాదవరావు, ప్రొ సి. మురళీకృష్ణ పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం పనులను పరిశీలించిన అధికారులు

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లిలో నిమజ్జనం పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆదేశాల మేరకు చైర్పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం చెరువులోని పూడికతీత చేపట్టడం జరిగింది. చైర్ పర్సన్ ఆర్డీవో మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రజలు గణేష్ నిమజ్జనం, ఉత్సవాలు అత్యంత సంబరాలతో, జరుపుకొనుటకు బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువును సందర్శించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువులోని, పూడికతీత, అదేవిధంగా చుట్టుపక్కల పిచ్చి మొక్కలను శుభ్రం చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికిషన్, ఏసిపి రవికుమార్, సీఐ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమాలకు అధికారులే అండా దండా

- ఇసుక పాలసీ విధానాన్ని మార్చేస్తున్న అధికారులు



**మణుగూరు, విశాలభారతి :** కొత్తగూడెం జిల్లా గిరిజనుల పేరిట ఇసుక తోలకాలకు అనుమతులు పొంది అక్రమాలు చేయుటలో పేరు ఆరితేరినది విదితమే. ఈ అక్రమాలకూ అధికారులు తోడు అయితే ఇక అడ్డు అదుపు ఉండదు. మణుగూరు మండలం గోదావరి పరివాహక ప్రాంతం అయిన అన్నారం గ్రామం పేరుతో గిరిజనుల పేరిట షెడ్యుల్ ప్రాంత చట్టాలకు విరుద్దంగా లేబర్ కాంట్రాక్ట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇసుక రీచ్ అనుమతులను పొందారు. అసలు సొసైటీ ఫీసిబిలిటి రిపోర్ట్ ప్రకారం కోపరేటివ్ శాఖకు చెందిన అధికారి సొసైటీ ఏర్పాటుకు సాధ్య సాద్యాలు లేవని నివేదిక ఇస్తే, అదే శాఖకు చెందిన అధికారులు అదే సొసైటీని రిజిస్టర్ చేశారు. అక్రమంగా చేసిందే కాకుండా లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలో సింగరేణి ఉద్యోగస్తుల భార్యలకు సభ్యత్వం ఇవ్వడమే కాకుండా, వారికి వారే పదవులను పొందినట్టుగా అమాయక గిరిజనులతో సంతకాలను చేపించుకొని అక్రమంగా చెలామణి అవుతున్నారు. దీని వలన సుమారు 200 గిరిజనుల కుటుంబాలు గత సంవత్సరం కాలంగా వారి ఉపాధిని కోల్పోయారు. ఈ అక్రమాలపై ఆదివాసీ సేన, సొసైటీ సభ్యులు కోపరేటివ్ అధికారులకు పిర్యాదు చేయగా, సోమవారం విచారణకు వచ్చిన అధికారులు విచారణ చేసి, చర్యలు తీసుకోవాల్సి ఉండగా అందుకు విరుద్దంగా వ్యవహరిస్తూ పిర్యాదు చేసిన వారినే ఆధారాలు పట్టుకొని రమ్మని లేని యెడల మీ పిర్యాదులు చెల్లవు అంటూ తెలిపారు. సొసైటీ సభ్యులు నిబంధనలను ఉల్లంఘన చేస్తే విచారణ జరిపి రిజిస్ట్రేషన్ రద్దు లేదా నిలుపుదల చేసే అధికారం ఉన్న అధికారులు, ఆ విధంగా అక్రమాలపై చర్యలు తీసుకోకుండా అక్రమాలకూ పాల్పడిన సొసైటీ పాలకవర్గానికి అండగా ఉంటున్నారు. ఇటువంటి అధికారులపై, పై అధికారులకు పిర్యాదుచేస్తామని సొసైటీ అక్రమాలపై పక్ష పాతం లేకుండా విచారణ జరపాలని, ఉపాధి నష్టపోతున్న ఆదివాసులకు ఐటిడిఏ పిఓ, కలెక్టర్ దృష్టిసారించి న్యాయం చేయాలని లేని యెడల న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆదివాసి సేన తెలియజేశారు.



# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

**సూర్యాపేట, విశాల భారతి** గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. మంగళవారం విద్యానగర్ 45 వ వార్డులో గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గండూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటీ పదవ వార్షికోత్సవం సందర్భంగా కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా నాలుగు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పి అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాటర్ ప్లాంట్ వద్ద 3,000 మంది భక్తులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నూకల వెంకట రెడ్డి, పిశిక వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, చెన్ను సుధాకర్ రెడ్డి, వాంకుడోతు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# బట్టుపల్లీ సమస్యలను పాయంకు వివరించిన నాయకులు

**కరకగూడెం,విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న బట్టుపల్లి గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు క్యాంప్ ఆఫీసులో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపై మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పడుతున్న కష్టాల గురించి పాయంకు వివరించారు.డ్రైనేజీలు, సి సి రోడ్స్ నిర్మాణానికి భట్టుపల్లి స్కూల్ దగ్గర నుండి చర్చి వరకు రోడ్, లక్ష్మీపురం బ్రిడ్జి (రాజేష్ ఇంటి నుండి ధనంజయ ఇంటి వరకు ఊరిలో మిగతా సీసీ రోడ్లు, డ్రైనేజీలు గురించి తెలిపారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పనులను త్వరిత గతిన పూర్తయ్యే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భట్టుపల్లి మాజీ సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర సురేష్ ,జలగం కృష్ణ,నగేష్, మోడపు సాంబయ్య, సూర సంతోష్, ధనంజయ, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

- తహసిల్దార్ నాగ ప్రసాద్

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాడు తహసిల్దార్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా శక్తి, బహుజన దీరత్వానికి ప్రతీక.నిజం కాలంలో ప్రజలు వెట్టి సాకిరికి వ్యతిరేకంగా గలమెత్తి అనేక ఉద్యమాల చేపట్టిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆచార్యనీయమని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రజలు నిత్యం పోరాటాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ఆర్మూర్, విశాల భారతి**గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ లు ఉమ్మెడ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాలలో గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాలు నిమజ్జనం చేసే సమయాలలో కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రాజా గౌడ్, తాసిల్దార్ ఆనంద్ కుమార్, నందిపేట ఎస్సై హరిబాబు అధికారులు తదితరులు ఉన్నారు.




# దళారులను నమ్మి మోసపోవద్దు

- కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘు రెడ్డి

**వనపర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఎందుకు కృతనిక్షయంగా ఉందని, కళ్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారు పంపిణీ చేసినందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పట్టణానికి సంబంధించిన 123 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తూడి మేఘారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని ఎవరు కూడా దళారుల నమ్మి మోసపోకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్, ఓటర్ల తయారీ, పారిశుధ్య పనుల పరిశీలన

- అదనపు కలెక్టర్

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ మండలంలోని సుదర్శన్ నగర్ తండా,పూరనిపేట్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ అంకిత్ పర్యటించారు.పర్యటనలో ఎల్ఆర్ఎస్,ఓటర్ల తయారీ,పారిశుధ్య పనులు పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు.ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా క్లోరినేషన్ ఎప్పటికప్పుడు చేయాలని,రోడ్లపై మూరికి నీరు,వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ లిస్టులు,వార్డులు మర్జింగ్ లిస్టులను పరిశీలించి,ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా తయారు చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ షబ్బీర్,ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ జవీద్,వ్యవసాయ అధికారి భార్గవ్, పంచాయతీ కార్యదర్శులు, కరొబార్లు,మండల కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పాత రెడ్డిపాలెం రహదారి అస్తవ్యస్తం

**పినపాక, విశాలభారతి:** మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడక్కడ రహదారులు అస్తవ్యస్తమయ్యాయి. ముఖ్యంగా పినపాక మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, గ్రామపంచాయతీ వెంకటరావుపేట, గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో నిర్మించిన కల్వర్టు బ్రిడ్జి వద్ద రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటువైపుగా పాఠశాల బస్సులు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి రోడ్డుపై గుంటలను పూడ్చాలని రైతులు, గ్రామస్తులు వేడుకున్నారు. చింతల బయ్యారం, వెంకటరావుపేట, సింగిరెడ్డిపల్లి వెళ్లాలంటే రైతులు ఈ రహదారి గుండానే వెళ్తుంటారు. రాత్రి వేళలో గమనించకుండా ప్రయాణిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది అని సమాచారం అందించడంతో పినపాక తాహాసిల్దార్ సూర్యానారాయణ వెంటనే స్పందించి, గుంతలను పూడ్చుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రామక్రిష్ణ, ఎంపీఓ వెంకటేశ్వర రావు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ బీజేపీ పట్టణం ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.జన్మదినం సందర్భంగా గుడిలో పూజలు నిర్వహించారు.అలాగే పట్టణంలోని పలు హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్టేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, బీజేవైఎం బాల్కొండ కన్వీనర్ కనికరం మధు,



మండల అధ్యక్షుడు మూలగే మైపాల్,లక్ష్మీ నారాయణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల వసతి గృహంలో జన్మదిన వేడుకలు

**వేల్పూర్, విశాల భారతి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మ దిన వేడుకలను పడగల గ్రామంలోని బీసీ హాస్టల్ లో విద్యార్థుల మధ్య బిజెపి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆశించాలని కోరారు.



## వీసీలను నియమించాలి

- గవర్నర్ కు లేఖతో పోస్టు కార్డు ఉద్యమం.
- టికే శివ ప్రసాద్

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** విద్యార్థి సేన ఆధ్వర్యం లో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు TK. శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థుల తో కలసి యూనివర్సిటీ సమస్యలపై గవర్నర్ కు లేఖ రాస్తూ పోస్ట్ కార్డ్ ఉద్యమన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొన్నాయి. యూనివర్సిటీలకు విసీలను నియమించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సరైన బోధన సిబ్బందిని భర్తీ చేయకపోవడంతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటునాయి అన్నారు.తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలో వీసీలను వెంటనే నియమించాలని, యూనివర్సిటీల లో ఖాళీగాఉన్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ని వెంటనే భర్తీ చేయాలని, ప్రత్యేక చొరువతో యూని వర్సిటీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన ఓయు అధ్యక్షులు భాస్కర్, నరేంద్ర, శ్రీనివాస్, సాయితేజ, మోహన్ రెడ్డి, సంధ్య, సుజాత, శ్యామల పాల్గొన్నారు



## మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కొనియాడారు.చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మడ్ ఫోర్ట్ లోని దొబ్బి ఘాట్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహిళగా పేరుగాంచిన ఆమె మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరానికి ఆదర్శం అని శ్రీ గణేష్ గుర్తు చేశారు. మహిళలు పట్టుదల, ధైర్యంగా సవాళ్ళను ఎదురుకోవాలి కానీ,మనోవేదనకు గురై ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి , అరుణ్ యాదవ్, బద్రినాథ్ యాదవ్ , సంతోష్ యాదవ్ ,నగేష్ యాదవ్, సదానంద్ గౌడ్ , తేజ్ పాల్ , అష్రఫ్ , సదానంద్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**విశాలభారతి,కీసర :** కీసర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల విద్య అధికారి శశిధర్ అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడిఓ గ్యామా నాయక్ విచ్చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉత్తమైన స్థానం గురువులకు మాత్రమే ఉన్నదని అన్నారు. భావి భారత తరాన్ని దేశాన్ని ఉన్నతంగా నిలబెట్టే బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. సమాజంలో ఏ ఉద్యోగి నిర్లక్ష్యం వహించిన కొంతమేర మాత్రమే నష్టం కలుగొచ్చు కానీ,ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మాత్రం ఒక తరాన్ని నష్ట పరచవచ్చు తద్వారా అపార నష్టం సంభవించవచ్చు అన్నారు.సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డుతో మా బాధ్యతలు మరింత పెరిగాయని తెలుపుతూ తమను గుర్తించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కొనియాడారు.అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు మధునా దేవి TSRS కీసర గుట్ట సంధ్య SA ZPHS నాగారం అనిత PD ZPHS చీర్యల్ రాధిక SGT MPUPS అహ్మద్ గూడ వీరితో పాటు కీసర మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సుధాకర్ రెడ్డి SA MPUPS అహ్మద్ గూడ జ్యోత్స్న SGT MPPS కీసర HW CH.కొండల్ SGT MPPS కీసర మండల పక్షాన ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో HM రవీందర్, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ

**విశాల భారతి,కీసర :** మంగళవారం తిమ్మాయిపల్లీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు మరియు స్టేషనరీ పంపిణీ చేసిన గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ.ఈ సంధర్బంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గీతాంజలి ఇంజినీరింగ్ కలశాల వారు పిల్లలకు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు 39 మంది NSS విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో NSS ప్రోగ్రాం అధికారి Mr. R. ఓదయ్య,అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఈవెంట్ కోడినేటర్లు Dr. A.రమేష్ మరియు శ్రీ కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే చేయూత

- వరద బాధిత తిరుమలరావు, తిరుపతిలకు ఆర్థిక సాయం
- రూ.5వేల చొప్పున అందించిన జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్



**మరిపెడ, విశాలభారతి:** నిరుపేద జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎప్పుడు అండగా ఉంటుందని, ఆకేరు వరదతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లేపల్లి జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు చేయూతనందిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన వరద ముంపునకు గురైన ఉల్లేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమలరావు, మాలోతు తిరుపతి లను సభ్యులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారికి యూనియన్ తరపున రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లేపల్లిలో ఇందటి ఉపద్రవం ఊహించని పరిణామమని, తెల్లవారుజామున వరద ఉధృతి రావటంతో గ్రామంలో అంతా మేల్కొని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. కష్టసమయంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందన్నారు. సంఘము ఆధ్వర్యంలో తిరుమల రావు, తిరుపతి నాయక్ లకు వారిద్దరికొకంటికి 5వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయలను ఆర్థిక తోడ్పాటును అందించి చేయూత నిచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండలం కార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండల అధ్యక్షులు గుంటిసురేష్, జర్నలిస్టులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీ కుమార్, తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఆరోగ్య కేంద్రాలు

- పరిసరాల పరిశుభ్రతను పాటించాలి
- డాక్టర్ గుగులోతు రవి




**మరిపెడ, విశాలభారతి:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో వరద ముంపు గ్రామలైన సీతారాం తండ, బాలింధర్మారం,ఉల్లేపల్లిల లో మరియు పరకాజాల్ తండ దారవత్ తండ మరియు మరిపెడ మున్సిపాలిటీ లోక్య తండాలో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాల్లో మొత్తం 180మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బంది కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,సిరి,తరణి, సూపెర్వైసోర్స్ సుదర్శన్, ఆచార్యులు, నర్సయ్య,పద్మ, చంద్ర కళ, విజయ తులసి, రాములమ్మ,ఝాన్సీ,కీర్తి, అశ్విని,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన పాయం

**మణుగూరు, విశాలభారతి:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో మంగళ వారం నాడు పినపాక ఎమ్మెల్యే పాయం సందర్శించారు. హాస్పిటల్ ల్లో ఉన్న వసతులను అలాగే హాస్పిటల్లో ఉన్న సిబ్బంది పని తీరుని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది కి ఎటు వంటి సదుపాయలు కావాలన్నా తాను దగ్గరుండి చూసుకుంటా అని అన్నారు. ప్రజలకు మాత్రం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ గాని స్టాఫ్ నర్స్ లు గాని మండల కేంద్రంలోనే అందుబాటులోనే ఉండాలని ఆయన వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న తరుణంలో ఆశ వర్కర్లను అప్రమత్తం చేస్తూ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలను ఆరోగ్యం కాపాడేలా చర్యలు చెప్పటాలని వైద్య సిబందికి తెలియజేశారు. అనారోగ్యనికి గురైన పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లు పాయం తో మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది పేషంట్ల పట్ల శ్రద్ధ చూపించి మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలియజేశారు తదుపరి రక్త పరీక్ష కేంద్రాన్ని, డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి డయాలసిస్ పేషంట్లతో మాట్లాడి వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ

- ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొదమగుండ్ల నగేష్ అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేరేడుచర్ల లోని ప్రధాన కూడలిలో రజక సంఘం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పట్టణ ప్రధాన కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలములో చాకలి ఐలమ్మ కనపరచిన ధైర్య సాహసాలను అందరూ గుర్తు తెచ్చుకోవాలని తన భూమికోసం ఆధిపత్య వర్గాల భూ అక్రమలకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు మద్దతుగా ఐలమ్మ నిలిచారని తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకొని మహిళలను ఐక్యము చేసిన స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. కార్యక్రమంలో రాపోలు నవీన్, కుంకు తిరుపతయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, యల్లబోయిన సింహాద్రి పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి** చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కలక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని.. తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ తెలిపారు. ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన పోరటయోధులను గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి అనసూయ ,డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, డి సి డి ఓ లత, డిఇఓ అశోక్ ,డిటిడిఓ శంకర్, చాకలి ఎస్సీ సాధన కమిటీ చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగయ్య,రజక ఉద్యోగుల సంగం రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ ఎం .అచ్చయ్య, జిల్లా అధ్యక్షులు ఉపేందర్ పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి

**అశ్వాపురం, విశాలభారతి:** సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన అశ్వాపురం మండలం అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు కలసికట్టుగా మండల ప్రజలు కొనసాగిస్తున్న తీరు అద్భుతమని సిఐ అశోక్ రెడ్డి కొనియాడారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకుల సమక్షంలో సిఐ అశోక్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 కు సంప్రదించవచ్చునని, ఫోన్ చేసిన ఐదు నిమిషాల లోపు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ తిరుపతిరావు, వివిధ ఉత్సవ కమిటీ సభ్యులు దోసపాటి పిచ్చేశ్వర రావు, అనంతనేని సురేష్, పాద్య కేశవరావు, నక్కన బోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**కల్వకుర్తి, విశాలభారతి** పట్టణంలోని రజక సంఘం, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె వీరత్వాన్ని కొనియాడారు. ఐలమ్మ విగ్రహ కమిటీ కన్వీనర్ మొగిలి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, బృంగి ఆనంద్ కుమార్, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం పెత్తందారులను ఎదిరించి పోరాటం చేసిన మహిళగా చరిత్రపుటల్లో నిలిచిందన్నారు. ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షహీద్, నాయకులు సదానందం గౌడ్, బోడ నరసింహ, రజక సంఘం అధ్యక్షులు మత్తమల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ,విశాలభారతి** ఇటివలే మోర్తాడ్ మొండి వాగులో వ్యవసాయ కూలి గాయచోడి సురేష్ మృతిచెందాడు.ఆయన కుంటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. మంగళవారం మోర్తాడ్ రెవిన్యూ సిబ్బంది,మోర్తాడ్ మండల్ పరిషత్ అధికారులకు,మోర్తాడ్ పోలీస్ సిబ్బంది, మోర్తాడ్ గ్రామపంచాయతీ సిబ్బంది మృతుడు సురేష్ భార్య పొసవ్వ కు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ సహాయానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కూమార్ కి అలాగే ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ,ఎస్సై విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నం గ్రామంలో వాహన తనిఖీలు

- అనుమానితుల నుండి వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ రాజ్ కుమార్



**పినపాక, విశాలభారతి:** భూపాలపట్నం గ్రామంలో వాహన తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమాన స్పథంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ బయ్యారం ఎస్సై రాజ కుమార్ సూచించారు. మంగళవారం రాత్రి పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో ఆయన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆటోలలో అనుమానితంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అసాంఘిక శక్తులకు సహకరించి కేసుల పాలు కావద్దని సూచించారు. పోలీస్ శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముంబైలో గ్రాండ్‌గా రిలీజైన 'దేవర' థియేట్రికల్ ట్రైలర్



మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీ ఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన మూడు సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం మేకర్స్ 'దేవర' మూవీని థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహా పలువురు ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీ కోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేకమైన ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. ట్రైలర్‌ను గమనిస్తే ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైంది. తీరప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో ఆకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఆ ముఠా అక్కడకొచ్చే ఓడలను దోచుకోవటమే కాకుండా, కోస్ట్ గార్డులను కూడా చంపేస్తూ రక్తపాతాన్ని సృష్టిస్తుంటారు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీ ఆర్) . ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ పాత్ర మనకు పరిచయం అవుతుంది. ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజన్స్, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, ఆశ్చర్యపరిచే ఎలివేషన్ సన్నివేశాలలతో ఉన్న ఈ ట్రైలర్ అందరిలో సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతోంది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. భయానికి అర్థం చెప్పే ప్రతిరూపమైన పాత్ర ఒకటైతే.. భయపడుతూ ఉండే మరో పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నారు. భైరా అనే అనే భయంకరమైన పాత్రలో సైఫ్ అలీఖాన్ కనిపించారు. ఎన్టీఆర్, సైఫ్ మధ్య ఉన్న సన్నివేశాలను చూస్తుంటే సినిమా నెక్స్ట్ లెవల్ అనేంతగా అంచనాలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 27న దేవర చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# 'వేట్టైయాన్ - ది హంటర్' నుంచి లిరికల్ సాంగ్



మెరుపై వచ్చిండే.. మడత పెట్ట వచ్చిండే.. మనసు పెట్టి వచ్చిండే.. అంటూ పక్కా మాస్ బీట్‌తో అమ్మాయి పాడే పాట వింటుంటే అందరూ స్టెప్పులేయాలనిపిస్తోంది. ఇంతకీ అంతలా అందరినీ మడత పెట్టేలా వచ్చిందెవరో తెలుసుకోవాలంటే 'వేట్టైయాన్ - ది హంటర్' సినిమా చూసేయాల్సిందేన ంటున్నారు మేకర్స్. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్ - ది హంటర్'. 'వేట్టైయాన్ - ది హంటర్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్- ది హంటర్'. పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు పుట్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ నాలుగోసారి రజినీకాంత్ వేట్టైయాన్ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. 'మనసిలాయో..' అంటూ సాగే ఈ పాట వింటుంటే ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతుంది. రజినీకాంత్, మంజు వారియర్ మధ్య వచ్చే పాట అని తెలుస్తుంది. అలాగే ఇందులో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ సైతం స్టెప్పులేస్తూ కనిపించటం విశేషం. సూపర్ స్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు ఆయన అభిమానులు సహా అందరినీ దృష్టిలో పెట్టుకుని అనిరుధ్ మరోసారి తనదైన పంథాలో బాణీలను అందించినట్లు 'మనసిలాయో..' అనే పాటను వింటుంటే తెలుస్తోదిసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీనివాస మౌళి రాసిన ఈ పాటను నకష్ అజీజ్, అరుణ్ కౌండిన్య, దీప్తి సురేష్ పాడారు. ఆసక్తికరమైన మరో విషయమేమంటే ఈ పాట తమిళ వెర్షన్ కోసం లెజెండ్రీ ప్లే బ్యాక్ సింగ్ మలేషియా వాసుదేవన్ వాయిస్‌ను ఏఐలోక్రియేట్ చేసి ఇందులో ఉపయోగించటం విశేషం.



# ఉత్సవం' అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ

## : హీరోయిన్ రెజీనా కసాండ్రా

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. డైరెక్టర్ అర్జున్ సాయి గారు ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్ గా అనిపించింది. ఈ కథలో సోల్ వుంది. నాటక రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. అది నాకు చాలా నచ్చింది. అర్జున్ సాయి సెన్సిబుల్ డైరెక్టర్. ఆడియన్స్ కి థియేటర్స్ కి తీసుకురావడానికి ఎలిమెంట్స్ కావాలో తెలిసిన డైరెక్టర్. చాలా అద్భుతమైన నటులు ఇందులో వున్నారు. అలాగే డీవోపీగా రసూల్ గారు, మ్యూజిక్ అనూప్ రూబెన్స్.. ఇలా అన్నీ చక్కగా కుదిరాయి. ఇందులో నేను కార్పోరేట్ ఎంప్లాయ్ గా కనిపిస్తాను. తనకి లవ్ మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్ . నా క్యారెక్టర్ ఇండిపెండెంట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్ గా అనిపించింది. నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్, కాలేజ్ డేస్ లో ప్లేస్ చేశాను.

# అక్టోబర్ 12న 'జనక అయితే గనక'



వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరక్ట్ చేశారు. ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. దసరా సందర్భంగా 'జనక అయితే గనక' చిత్రాన్ని అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంట్రెస్టింగ్ వీడియో క్రియేట్ చేసి రిలీజ్ చేశారు. వీడియో గమనిస్తే..'జనక అయితే గనక' ఓవర్‌సీస్ హక్కులు సొంతం చేసుకున్న హీరో సుహాస్‌కి అందరూ ఫోన్ చేసి సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడని అడుగుతుంటారు. వీరి గోల భరించలేక.. నిర్మాత దిల్ రాజుకి సుహాస్ ఫోన్ చేసి రిలీజ్ డేట్ గురించి అడగటం.. ఆయన దానికి మాట్లాడుతూ మన సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ కాబట్టి దసరా సందర్భంగా అక్టోబర్ 12న 'జనక అయితే గనక' చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు తెలియజేశారు. ఈ సంభాషణను ఫన్నీగా ఉంటూనే.. రిలీజ్ డేట్ అక్టోబర్ 12 అని రిజిష్టర్ అయ్యేలా ఉంది.

# తెలుగు రాష్ట్రాలవరద బాధితులకు హీరో శింబు 6 లక్షల విరాళం



ఆపదలో వున్న వారికి ఆపన్నహస్తం అందించడానికి బాషా పరిమితులు, ప్రాంతీయ భేదాలు వుండవు. కష్టాల్లో వున్న వారిని ఆదుకోవాలనే మంచి హృదయం వుంటే చాలు. ఇప్పుడు అలాంటి కోవలోకి వస్తాడు తమిళ కథానాయకుడు శింబు. గతంలో కూడా పలుసార్లు తన మంచితనాన్ని సహృదయతను చాటుకున్న ఈ తమిళ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చాటాడు. ఇటీవల కురిసిన భారీ వర్షా లకు, వరద ముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురుచూస్తున్న వరద బాధితులకు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశాలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరద వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో శింబు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా ఆరు లక్షల విరాళం ప్రకటించారు. వరదల వల్ల త్రీవంగా నష్టం పోవడం తనకు ఎంతో భాదను కలిగిస్తుందని, అందరూ త్వరితగతిన ఈ విపత్తను నుండి బయటపడాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నానని తెలిపారు శింబు..



# వీఎన్ ఆదిత్య, ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ నుంచి కేథరీన్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

టాలీవుడ్ కు పలు సూపర్ హిట్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ వీఎన్ ఆదిత్య కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు & ఐ సమర్పణ లో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు కేథరీన్ ట్రెసా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో కేథరీన్ ట్రెసా అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్ తో ఈ సినిమాను దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఎంతోమంది దేశ, విదేశాల కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. అమెరికన్స్, స్పానిష్ పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, తమిళ్, కన్నడ, తెలుగు ఆర్టిస్టులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించనున్నారు. ఈ సినిమాను యూఎస్ లోని డల్లాస్‌లో చిత్రీకరిస్తారు. త్వరలో ఈ థ్రిల్లర్ సినిమా సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.

# "ధూం ధాం" సినిమా విడుదల వాయిదా



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. "ధూం ధాం" సినిమా నెల 13న విడుదల కావాల్సింది. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షా లు, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సినిమాను విడుదల చేయడం సరికాదని మేకర్స్ భావించారు. అందుకే "ధూం ధాం" సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారు. "ధూం ధాం" సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. గోపీసుందర్ స్వరపర్చిన 'మల్లెపూల టాక్సీ..', 'మాయా సుందరి..', 'టమాటో బుగ్గల పిల్ల..', 'కుందనాల బొమ్మ..' 'మనసున మనసు నువ్వే..' సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. "ధూం ధాం" సినిమా హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా త్వరలోనే థియేటర్స్ లోకి రాబోతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.